# Joint Call on Prime Minister by National Security Advisers / Secretaries of Security Councils attending the "Delhi Regional Security Dialogue on Afghanistan”

November 10, 2021

# ప్రధానితో “ఆఫ్ఘనిస్థాన్‌పై ఢిల్లీ ప్రాంతీయ భద్రతా చర్చ”కు హాజరైన జాతీయ భద్రతా సలహాదారులు / భద్రతా మండళ్ల కార్యదర్శుల సంయుక్త భేటీ

నవంబర్ 10, 2021

ఆఫ్ఘనిస్థాన్‌పై ప్రాంతీయ భద్రతా సమాలోచనలకు సంబంధించి, జాతీయ భద్రతా సలహాదారు శ్రీ అజిత్ దోవల్ నిర్వహించిన సమావేశంలో పాల్గొనేందుకు ఢిల్లీ వచ్చిన ఏడు దేశాల జాతీయ భద్రతా మండళ్ల అధిపతులు, సమావేశం అనంతరం సంయుక్తంగా ప్రధాని శ్రీ నరేంద్ర మోదీని కలిశారు.

వీరిలో ఇరాన్, కజకిస్థాన్, కిర్గిజ్‌స్థాన్, రష్యా, తజికిస్థాన్, తుర్క్‌మెనిస్థాన్, ఉజ్బెకిస్థాన్ దేశాలకు చెందిన సీనియర్ భద్రతా అధికారులు ఉన్నారు. ఈ సమావేశాన్ని నిర్వహించడంలో భారత్ చొరవ చూపడం, సమావేశంలో విలువైన అభిప్రాయాలు వ్యక్తం కావడంపై వారు ప్రధానికి తమ హర్షం వ్యక్తం చేశారు. ఆఫ్ఘనిస్థాన్‌లోని పరిస్థితులపై తమ తమ దేశాల అభిప్రాయాలను కూడా వారు వెల్లడించారు.

మహమ్మారిపరమైన సవాళ్లు ఉన్నప్పటికీ ఢిల్లీ భద్రతా చర్చలో సీనియర్ అధికారులు పాల్గొనడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు.

ఆఫ్ఘనిస్థాన్‌కు సంబంధించి ఈ ప్రాంత దేశాలు ప్రధానంగా దృష్టి పెట్టాల్సిన నాలుగు అంశాలను ఆయన ప్రస్తావించారు. అవి ఏమిటంటే: అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం లభించేలా సమగ్రమైన ప్రభుత్వం ఏర్పాటు; ఎట్టి పరిస్థితుల్లోను ఆఫ్ఘనిస్థాన్ భూభాగాన్ని ఉగ్రవాద సమూహాలు దుర్వినియోగం చేయకుండా అడ్డుకోవడం; ఆఫ్ఘనిస్థాన్ నుంచి మాదక ద్రవ్యాలు మరియు ఆయుధాల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు వ్యూహం రూపొందించుకోవడం; ఆఫ్ఘనిస్థాన్‌లో నానాటికీ పెరుగుతున్న మానవత సంక్షోభాన్ని పరిష్కరించడం.

మధ్య ఆసియా మితవాద సంప్రదాయాలు మరియు పురోగామి సంస్కృతిని పునరుద్ధరించడానికి, అలాగే ఉగ్రవాద ధోరణులను ఎదుర్కొనడానికి ప్రాంతీయ భద్రతా చర్చ దోహదపడగలదని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు.

**న్యూఢిల్లీ**

**నవంబర్ 10, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.